## ప్రజాజ్యోతి తెలుగు జాతీయ పత్రికకు విలేకరులు కావలెను

కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వార్తల్లో నిర్భయంగా ముందుకు దూసుకుపోతున్న ప్రజాజ్యోతి దినపత్రికకు వివిధ మండలాలకు రిపోర్టర్లు కావలెను. బిచ్కుంద. తాడ్వాయి. లింగంపేట, నస్రుల్లాబాద్, మహమ్మద్‌నగర్, సదాశివనగర్,భిక్కునూరు మండలాలకు రిపోర్టర్‌లు కావలెను.

ఈ క్రింది నెంబర్ ను సంప్రదించండి.

**9963891967**

జాతీయ తెలుగు దినపత్రిక
# ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

నిజామాబాద్ కామారెడ్డి

గురువారం, మార్చి 12, 2026 పేజీలు : 10

### ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో గ్రామాలు,పట్టణాల
# సమగ్ర అభివృద్ధి
### ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)** రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడంతో పాటు గ్రామాలు, పట్టణాల సమగ్ర అభివృద్ధి కోసం "ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక" కింద 99 రోజుల కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తోందని ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ తెలిపారు.కామారెడ్డి పట్టణంలోని కళాభారతిలో నిర్వహించిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అవగాహన సదస్సులో షబ్బీర్ అలీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వివిధ విభాగాల జిల్లా అధికారులు, నూతనంగా ఎన్నికైన ప్రజా ప్రతినిధులకు ఈ సందర్భంగా ప్రభుత్వ 99 రోజుల కార్యచరణ ప్రణాళికపై ప్రజాప్రతినిధులకు, అధికారులకు విస్తృత అవగాహన కల్పించారు.



- మిగతా 2లో..

# స్కెచ్ వేసి మేనమామను చంపిన అల్లుడు

**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 12**

ఇందల్వాయి మండలంలోని గౌరారం గ్రామానికి చెందిన ఇమ్మడి గోపిగతంలో ధర్పల్లి మండలం మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి ముదిరాజ్ మహా సభ రాష్ట్ర ఉప అధ్యక్షుడు గౌరారం లింగాపూర్ రెండు గ్రామాల సర్పంచ్ హేమలత భర్త ఇమ్మడి గోపి వయసు సుమారు 57 లింగాపూర్ గౌరారం రెండు గ్రామాల మధ్యన సబ్ స్టేషన్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు కార్లు మొదటగా ఢీకొట్టడం జరిగింది అనంతరం కారులోంచి బయటకు ఒక 20 అడుగుల దూరానికి కత్తిపోట్లతో తుడుచుకుంటూ తీసుకువెళ్లి 20 అడుగుల దూరంలో ఇమ్మడి గోపి మృతదేహం కుప్ప కూలింది ఇమ్మడి గోపి భార్య హేమలత పై గత సర్పంచ్ ఎన్నికల్లో గోపి భార్యపై పోటీ చేసి ఓడిపోయిన గోపి అల్లుడు సతీష్ తన కారుతో గోపి ప్రయాణిస్తున్న కారును వేగంగా ఢీకొట్టడంతో ప్రమాదం మొదటగా జరిగింది తదనంతరం ఇమ్మడి గోపిని కారు నుండి బయటకు లాగి 20 అడుగుల దూరం వరకు రోడ్డుపై రక్తపు మరకలు ఉండడంతో ప్రమాద

- మిగతా 2లో..



### పదవ తరగతి పరీక్షలకు అన్ని
# ఏర్పాట్లు సిద్ధం

-మొత్తం 65 రెగ్యులర్ సెంటర్లలో పరీక్షలు

- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



2 లో

### హత్యారాజాకీయలను అస్సలు
# సహించము
### ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి



ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) మార్చ్. 12 మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి హత్య అత్యంత దురదృష్టకరంహత్యను తీవ్రంగా ఖండిస్తున్నాం సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యేఇందల్వాయి మండలంలోని లింగాపూర్ మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి పార్థివదేహానికి నివాళి అర్పించిన ఎమ్మెల్యే దోషులను కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశంరేపు స్వగ్రామంలో ఇమ్మడి గోపి అంత్యక్రియలు నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ పరిధి ఇందల్వాయి మండలం లింగాపూర్--గౌరారం

- మిగతా 2లో..

# స్కెచ్ వేసి మేనమామను చంపిన అల్లుడు

స్థలంలో కత్తి అలాగే హ్యాండ్ క్లౌస్ సీలింగ్ ఫ్యాన్ రాడ్ పరికరాలు కనబడడంతో అది హత్యగా పోలీసులు భావిస్తున్నారు వరసకు మేనల్లుడు కారు ప్రమాదానికి కారణం అవడం చూసి గ్రామస్తులు గోపి హత్య అని ఆరోపిస్తున్నారు గత కొంతకాలంగా లింగాపూర్ గ్రామంలో రెండు వర్గాల మధ్య ఇసుక భూముల విషయంలో తరచు తగాదాలు జరగడం సాధారణంగా మారింది ఈ క్రమంలో బుధవారం ఒక వర్గానికి చెందిన బోరుబావి సీజ్ చేయడం జరిగింది ఇది పథకం ప్రకారం చేసిన హత్య అని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు మృతుడు గోపికి ఇద్దరు భార్యలు మొదటి భార్య లక్ష్మి ఒక కుమారుడు ఒక కూతురు రెండో భార్య హేమలత రెండు గ్రామాల సర్పంచ్ ఒక కుమారుడు మృతుడు ఉమ్మడి గోపి గతంలో 35 సంవత్సరాల క్రితం పీపుల్స్ వార్ నక్సలైట్ గ్రూపుల్లో కీలక క్రియాశీలంగా పనిచేసిన తర్వాత జనజీవన స్రవంతిలో లొంగిపోయి కలిసి పలు వ్యాపారాలు చేసుకుంటూ రాజకీయాల్లోకి వచ్చాడు గతంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ కు ముఖ్య అనుచరుడిగా పనిచేసి అందరితో కలుపు కొలుపుగా




ఉండి చుట్టుపక్కల గ్రామాలకు తన వంతు తన ఇంటికి వచ్చినవారికి తనకు తోచిన సహాయం చేసేవాడు అలాగే ముదిరాజ్ కులస్తులకు రాష్ట్రస్థాయి వరకు అందరి గురించి ఆలోచించేవాడు బిసిడి నుంచి బిసి ఏ రావాలని గతంలో ఇందల్వాయి మండలంలో ధర్నాలు రాస్తారోకోలు చేసేవాడు అర్ధరాత్రి ఇమ్మడి గోపి మృతదేహాన్ని నిజామాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు ఇమ్మడి గోపి కుటుంబ సభ్యులను పరామర్శించిన జిల్లా ముదిరాజ్ సంఘ సభ్యులు కరాటే రమేష్ శివకుమార్ ముచ్చగోపాల్ లోకని గంగారం వచ్చేసాను తదితరులు పాల్గొన్నారు

# పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు సిద్ధం

కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)

ఈ నెల 14 వ తేదీ నుండి జరగనున్న పదవ తరగతి పరీక్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ ఒక ప్రకటనలో తెలిపారు.

పదవ తరగతి పరీక్షలు విద్యార్థులు, అధికారులు కోసం సూచనలు

జిల్లా లో పదవ తరగతి పరీక్షలు ఈ సంవత్సరం 14.03.2026 నుండి 16.04.2026 వరకు మొత్తం 65 రెగ్యులర్ సెంటర్లలో జరుగనున్నాయి. మొత్తం 13,154 విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరవుతారు.

ప్రధాన సూచనలు:

పరీక్షా అధికారులు:

చీఫ్ సూపరింటెండెంట్ మరియు డిపార్టుమెంటల్ అధికారులు -- 65

ఇన్విజిలేటర్లు -- 739

పరీక్షా సమయం: ఉదయం 09:30గంll నుండి 12:30గంll వరకు.

విద్యార్థులు తమ కేటాయించిన కేంద్రానికి ఒక గంట ముందుగానే చేరాలి.

హాల్ టికెట్:

అధికారిక వెబ్ సైట్ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చు:

ఎ౹౹ఎ౹౹.ఎంవ్.వశ్రీఖఅస్రుఖ౹౹.స్రశీజ.అఐ

పరీక్షా కేంద్రానికి హాల్ టికెట్, రైటింగ్ ప్యాడ్, పెన్స్, పెన్సిల్స్ మాత్రమే తీసుకెళ్ళాలి.

నిషేధిత వస్తువులు:

సెల్ ఫోన్లు, పేజర్లు, క్యాల్క్యులేటర్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, పాఠ్యపుస్తకాలు, ప్రింటెడ్ మెటీరియల్స్, నకలులు నేరుగా కేంద్రానికి తీసుకురావడం అనుమతించబడదు.

పరీక్షా వ్యవహారం:

విద్యార్థులు పరీక్ష సమయంలో కేంద్రం నుంచి బయటకు వెళ్ళకూడదు, సమాధాన పత్రం పూర్తయినప్పటికీ, కేటాయించిన సమయం ముగిసే వరకు హాల్ లో ఉండాలి.

హాల్ టికెట్ లేదా ఓఎంఆర్ షీట్ లో ఏవైనా తప్పులు ఉంటే, ఇన్విజిలేటర్ లేదా చీఫ్ సూపరింటెండెంట్ కి వెంటనే తెలియచేయాలి.

కంట్రోల్ రూమ్:

24 గంటల పాటు జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో కంట్రోల్ రూమ్ నెంబర్ 9959670118 కు కాల్ చేసి నివృత్తి చేసుకోవాలని తెలిపారు.

# ప్రజా పాలన ప్రగతి ప్రణాళికతో గ్రామాలు,పట్టణాల సమగ్ర అభివృద్ధి

ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ

రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేసేందుకు ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను తీసుకువచ్చిందని చెప్పారు.ప్రభుత్వ పథకాలు నిజంగా ప్రజలకు చేరాలంటే గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాల్సిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామాలు, పట్టణాల్లో మౌలిక వసతుల అభివృద్ధి, తాగునీరు, పారిశుధ్యం, రహదారులు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలు, సంక్షేమ పథకాల అమలు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు ఆయన తెలిపారు.అలాగే ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులు, సమస్యలను త్వరగా పరిష్కరించే విధంగా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు.ఈ కార్యక్రమం ద్వారా స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ లక్ష్యాలు, కార్యాచరణ విధానం గురించి స్పష్టమైన అవగాహన కల్పిస్తున్నామని ఆయన అన్నారు.గ్రామాలు, పట్టణాల అభివృద్ధిలో సర్పంచులు, కౌన్సిలర్లు, వార్డు సభ్యులు కీలక పాత్ర పోషించాలని సూచించారు.ప్రభుత్వం చేపట్టిన ఈ 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను విజయవంతం చేయడానికి అధికారులు, ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేయాలని షబ్బీర్ అలీ పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించి అభివృద్ధి ఫలాలను ప్రతి కుటుంబానికి చేరవేయడమే ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, మున్సిపల్ చైర్ పర్సన్లు, కౌన్సిలర్లు, సర్పంచులు, వార్డు మెంబర్లు మరియు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఇంటి దొంగతనం కేసులో నిందితుడికి ఏడాది జైలు శిక్ష

నిజామాబాద్ రూరల్: మార్చి, 12 (ప్రజా జ్యోతి)

సిరికొండ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన ఇంటి దొంగతనం కేసులో నిందితుడికి కోర్టు ఏడాది సాదా జైలు శిక్షతో పాటు జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.పోలీసుల వివరాల ప్రకారం... 2019 మే 5న సిరికొండ మండలం మెట్టుమరి తాండ గ్రామానికి చెందిన కేతావత్ రవి (తండ్రి సంగ్య) అనే వ్యక్తి అదే గ్రామానికి చెందిన అజ్మీర్ బులిబాయి ఇంట్లో కుటుంబ సభ్యులు నిద్రిస్తున్న సమయంలో అక్రమంగా ప్రవేశించాడు. అనంతరం ఇంటిలోని బీరువాలో నుంచి రూ.50,000 నగదును దొంగతనం చేసినట్లు తెలిపారు.ఈ ఘటనపై బులిబాయి ఫిర్యాదు మేరకు సిరికొండ పోలీస్ స్టేషన్లో క్రైమ్ నంబర్ 31/2019 కింద ఐపీసీ సెక్షన్ 380 ప్రకారం కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్కు తరలించారు. అనంతరం కేసును కోర్టులో విచారణకు ప్రవేశపెట్టారు.కేసు విచారణ పూర్తయ్యాక ఆర్మూర్లోని ఫస్ట్ ఏజేఎఫ్సీఎం కోర్టు న్యాయమూర్తి శ్రీమతి భవ్య శ్రీ నిందితుడు కేతావత్ రవికి ఒక సంవత్సరం సాదా జైలు శిక్షతో పాటు రూ.5,000 జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించారని సిరికొండ ఎస్సై జె రామకృష్ణ పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు.ఈ కేసు దర్యాప్తు మరియు విచారణలో సహకరించిన పోలీసు సిబ్బందిని ఉన్నతాధికారులు అభినందించారు.

# నేడు ఆరోగ్య శిబిరం

ఇందల్వాయి( ప్రజా జ్యోతి న్యూస్) మార్చ్. 12

ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందలవాయిలో రేపు అనగా 13వ తేదీ శుక్రవారం రోజున 99 రోజుల ప్రజాపాలన- ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా ఉచిత మెగా ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది ఈ ఆరోగ్య శిబిరంలో జిల్లా నుండి స్పెషలిస్ట్ డాక్టర్లు చికిత్స అందించడం జరుగుతుంది కాబట్టి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరుచున్నాము. ఎముకలు కీళ్ల వ్యాధి నిపుణులు(ఆర్థోపెడి క్ )కంటి వ్యాధి నిపుణులు (అప్తాల్మాలజీ) చర్మవ్యాధి నిపుణులు(డెర్మాటలజీ),స్త్రీ వైద్య నిపుణులు,(గైనకలజీ )దంత వైద్య నిపుణులు (డెంటల్ సాధారణ వ్యాధుల నిపుణులు (జనరల్ మెడిసిన్ ) వస్తున్నారు.మహిళలందరూ అన్ని రకాల పరీక్షలు రక్త పరీక్షలు చేసుకోవడానికి రావలసిందిగా కోరుచున్నారు. గర్భాశయ సంబంధిత వ్యాధులు క్యాన్సర్ సంబంధిత వ్యాధులు వాటి పరీక్షలు ఉచితంగా చేయబడును. కావున ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి వైద్యాధికారిని డాక్టర్ షారోన్ షైని క్రిస్టినా తెలియజేయుచున్నారు.




# హత్యారాజకీయలను అస్సలు సహించము




శివారులో జరిగిన మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి దారుణ హత్య దురదృష్టకరమని దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి అన్నారు. హత్యగావించబడిన ఇమ్మడి గోపి పార్థివదేహాన్ని గురువారం సాయంత్రం వారి గ్రామానికి వెళ్లి సందర్శించారు. ఆయన పార్థివదేహం వద్ద పూల మాల వేసి నివాళు లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం చెప్పారు.ఈ మేరకు ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి మీడియాతో మాట్లాడుతూ..పార్టీ సీనియర్ నాయకులు,మాజీ ఎంపీపీ రాష్ట్రస్థాయి నాయకుడు ఇమ్మడి గోపి హత్య వార్త తనను తీవ్రంగా కలిచివేసిందన్నారు.పార్టీలో చురుకుగా పాల్గొంటూ..తన గెలుపు కోసం పనిచేశారని స్మరించుకున్నారు.బుధవారం రాత్రి పదిగంటల ప్రాంతంలో ఈ ఘటన జరగగా, అప్పటి నుండే నగర సిపి ద్వారా వివరాలు ఎప్పటికప్పుడు తెలుసుకున్నట్లు తెలిపారు. దోషులు ఎవరైనా సరే కఠినంగా శిక్షించాలని పోలీసులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. ఈ మేరకు దర్యాప్తు ప్రక్రియను నిష్పక్షపాతంగా చేపట్టాలని పోలీసులకు తెలిపారు. తెలంగాణలో హత్యారాజకీయాలను అస్సలు సహించేది లేదన్నారు. కాగా ఇమ్మడి గోపి అంత్యక్రియలు రేపు(శుక్రవారం) స్వగ్రామం గౌరారం గ్రామ పంచాయతీ లింగాపూర్ లో జరగనున్నాయి.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ ముప్ప గంగారెడ్డి, పీసీసీ డెలిగేట్ శేఖర్ గౌడ్, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్ రెడ్డి, ఇందల్వాయి, డిచ్ పల్లి మండలాల పార్టీ అధ్యక్షులు నవీన్ గౌడ్, అమృతాపూర్ గంగాధర్ ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# జూనియర్ లెక్చరర్ల సేవలకు ఏడాది పూర్తి

**నిజామాబాద్ రూరల్: మార్చి, 12 (ప్రజా జ్యోతి)**

గత ప్రభుత్వ హయాంలో జూనియర్ లెక్చరర్ నియామకాల నోటిఫికేషన్ విడుదలైనప్పటికీ వివిధ కారణాలతో నియామక ప్రక్రియ నిలిచిపోయింది. అనంతరం సెలెక్ట్ అయిన అభ్యర్థులు గ్రూపుగా ఏర్పడి తమ సమస్యను రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.ఈ ఉద్యమంలో నిజామాబాద్ జిల్లా సిరికొండ మండలం హుస్సేన్ నగర్ గ్రామానికి చెందిన వికలాంగుడు గాండ్ల సుమన్ ముఖ్య పాత్ర పోషిస్తూ నియామకాలు పూర్తి చేయాలని నిరంతరం కృషి చేశారు. అనంతరం ప్రస్తుత ప్రభుత్వం నియామక ప్రక్రియను పూర్తి చేసి 2025 మార్చి 12న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జూనియర్ లెక్చరర్లకు నియామక పత్రాలు అందజేశారు. దీంతో రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో లెక్చరర్లు విధుల్లో చేరారు. గురువారంతోజూనియర్ లెక్చరర్ల సేవలకు ఏడాది పూర్తైన సందర్భంగా తెలంగాణ గెజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ అసోసియేట్ ప్రెసిడెంట్, ధర్పల్లి ప్రభుత్వ జూనియర్ కళాశాల లెక్చరర్ గాండ్ల సుమన్ మాట్లాడుతూ నియామక ప్రక్రియను పూర్తి చేసి యువతకు ఉపాధి కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. అలాగే విద్యాశాఖ సెక్రటరీ యోగితారాణ ఐఏఎస్, ఇంటర్మీడియట్ బోర్డు సెక్రటరీ కృష్ణ ఆదిత్య ఐఏఎస్ నియామకాలు పూర్తి చేయడంలో చేసిన సహకారానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ లెక్చరర్లు తమ సేవలకు ఏడాది పూర్తైన సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ సంబరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం మరిన్ని చర్యలు తీసుకోవాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# ప్రముఖ వ్యాపారవేత్త చాట్ల శ్రీశైలం చిత్రపటానికి నివాళులర్పించిన షబ్బీర్ అలీ





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డి పట్టణానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకుడు చాట్ల శ్రీశైలం ఇటీవల స్వర్గస్తులైన నేపథ్యంలో గురువారం నిర్వహించిన వారి పెద్దకర్మ కార్యక్రమానికి ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ హాజరై నివాళులర్పించారు.కామారెడ్డి పట్టణంలోని శ్రీరామ్ నగర్ కాలనీలో జరిగిన ఈ కార్యక్రమంలో పాల్గొన్న షబ్బీర్ అలీ, చాట్ల శ్రీశైలం చిత్రపటానికి పూలమాల వేసి వారి స్మృతిని స్మరించుకున్నారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ధైర్యం చెప్పారు.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ, చాట్ల శ్రీశైలం కామారెడ్డి పట్టణంలో ప్రముఖ వ్యాపారవేత్తగా మాత్రమే కాకుండా, అనేక మందికి ఉపాధి కల్పించిన దాతృత్వ స్వభావం కలిగిన వ్యక్తిగా గుర్తింపు పొందారని పేర్కొన్నారు. తమ వ్యాపార సంస్థల ద్వారా కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా వేలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు కల్పిస్తూ, సమాజానికి సేవలందించిన వ్యక్తి అని ఆయన కొనియాడారు.అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాల్లో కూడా శ్రీశైలం ఎల్లప్పుడూ ముందుండేవారని, అవసరమైన వారికి సహాయం చేయడంలో ఎప్పుడూ వెనుకాడని మంచి మనసున్న వ్యక్తిగా ఆయన గుర్తింపు పొందారని షబ్బీర్ అలీ తెలిపారు. శ్రీశైలం మృతి వారి కుటుంబ సభ్యులకు మాత్రమే కాకుండా, కామారెడ్డి జిల్లాలో ఆయన సంస్థలతో అనుబంధం ఉన్న వేలాది కుటుంబాలకు తీరని లోటని షబ్బీర్ అలీ ఆవేదన వ్యక్తం చేశారు. వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, దుఃఖంలో ఉన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యాపారవేత్తలు, సామాజికవేత్తలు మరియు పెద్ద సంఖ్యలో స్థానికులు పాల్గొని చాట్ల శ్రీశైలం కి నివాళులర్పించారు.

# ముఖ్య అనుచరుడి పాడే మోసిన ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)**

రోడ్డు ప్రమాదంలో అకాల మరణం చెందిన మాజీ జెడ్పిటిసి ఫ్లోర్ లీడర్ నారెడ్డి మోహన్ రెడ్డి అంతిమయాత్రలో ప్రభుత్వ సలహాదారు మొహమ్మద్ అలీ షబ్బీర్ పాల్గొని తన మానవత్వాన్ని చాటుకున్నారు.మోహన్ రెడ్డి చివరి మజిలీలో షబ్బీర్ అలీ వారి నివాసానికి చేరుకుని భౌతికకాయంపై పూలగుచ్చం ఉంచి నివాళులు అర్పించారు.శోకసంద్రంలో ఉన్న కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ధైర్యం చెప్పారు.అనంతరం జరిగిన అంతిమయాత్రలో షబ్బీర్ అలీ స్వయంగా పాడే మోసి తన ముఖ్య అనుచరుడి పట్ల ఉన్న ఆత్మీయతను, అనుబంధాన్ని చాటుకున్నారు.అందరితో కలిసి నడుస్తూ చివరి యాత్రలో పాల్గొనడం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది.ఈ సందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూమోహన్ రెడ్డి పార్టీకి నిబద్ధతతో పనిచేసిన మంచి నాయకుడు. ఆయన మరణం నాకు వ్యక్తిగతంగా తీరని లోటు. వారి కుటుంబానికి ఎల్లప్పుడూ నేను అండగా ఉంటాను" అని తెలిపారు.

# ప్రజావాణి పిర్యాదుపై విచారణ చేపట్టిన ఆర్డీవో






**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట మండలంలోని పోచారం గ్రామంలో పోచారం ప్రధాన కాలువ కట్ట భూమి కబ్జా అయిందని గ్రామానికి చెందిన జగన్ రెడ్డి కామారెడ్డి ప్రజావాణిలో పిర్యాదు చేయగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు గురువారం ఎల్లారెడ్డి ఆర్డీవో రోడ్డ ప్రభాకర్ కట్ట చెరువు ప్రాంతాన్ని సందర్శించి పరిశీలించారు.అలాగే నీటి పారుదల శాఖ అధికారులకు కట్ట చెరువు ప్రాతం యొక్క వివరాలు అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కాలువ కట్ట భూమిని కబ్జా కాకుండ చర్యలు తీసుకోవాలని, సర్వేయర్ తో సర్వే నిర్వహించి వాటి హద్దులను గుర్తించాలని నీటిపారుదల శాఖ ఏఈ అక్షయ్ కుమార్ ను ఆదేశించారు.సర్వే నిర్వహించిన అనంతరం కబ్జాకు గురైతే వాటి సరిహద్దులను గుర్తించి కడీలు నాటాలని ఆదేశించారు.అనంతరం మండల కేంద్రంలో కస్తూర్భా గాంధీ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.రేపు జరిగే పదవ తరగతి పరీక్షలపై విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు.విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు లోనుకాకుండా పరీక్షలు రాసి ఉతీర్ణత సాదించి పాఠశాలకు,తల్లితండ్రులకు గుర్తింపు తేవాలన్నారు.అలాగే విద్యార్థులకు అందించే మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి,మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలని,ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని సూచించారు.ఆయన వెంట తహశీల్దార్ రాజేశ్వర్,ఆర్ఐ మహేందర్ కుమార్,ఏఈ అక్షయ్ కుమార్,జీపీవో గోపాల్,సర్వేయర్ కరుణాకర్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం





**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి);**

నాగిరెడ్డిపేట్ మండలంలోని గోలిలింగాల గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలలో గురువారం విద్యార్థులు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం జరుపుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై తోటి విద్యార్థులకు పాఠాలు బోధించారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులుగా ప్రభాస్,ఉపాధ్యాయులుగా భవాని,భార్గవి సహస్ర మధుసూదన్,దివ్య,పిఈటిగా భూపాల్ ఉపాధ్యాయులుగా వ్యవహరించారు.ఈ అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయులు దేవయ్య మాట్లాడుతూ విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు స్వయం పరిపాలన దినోత్సవం ఉపయోగపడుతుందని,కృషి, పట్టుదల, క్రమశిక్షణ ఉంటే జీవితంలో సాధించలేనిది ఏదీ ఉండదని విద్యార్థులకు సూచించారు.అనంతరం ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు దేవయ్య బహుమతులను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏఏపిసి చైర్మన్ మంజుల,పాఠశాల సిబ్బంది విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా దాబా సిట్టింగ్ నిర్వహిస్తున్న యజమానిపై కేసు నమోదు

**కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)**

మాచారెడ్డి మండలం కేంద్రం రత్నగిరిపల్లి గ్రామంలో దాబా పై నమ్మదగిన సమాచారంతో పోలీసులు దాడి నిర్వహించారు. సోదా సమయంలో ప్రభుత్వ అనుమతి లేకుండా నిల్వ ఉంచిన ఐఎంఎల్ మద్యం 17.64 లీటర్లు మరియు బీర్ 21.1 లీటర్లు స్వాధీనం చేసుకున్నారు. మొత్తం 38.74 లీటర్ల మద్యం (విలువ రూ.24,679/-) పట్టుబడింది. దాబా యజమాని మారుపాక ప్రభాకర్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు మాచారెడ్డి పోలీసులు తెలిపారు. ప్రభుత్వ అనుమతి లేకుండా మద్యం విక్రయించడం, దాబాలు లేదా ఇతర ప్రదేశాలలో ప్రజలను కూర్చోబెట్టి మద్యం సేవించేందుకు అనుమతి ఇవ్వడం చట్ట విరుద్ధం. ఇలాంటి అక్రమ కార్యకలాపాలు నిర్వహిస్తున్న వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోబడతాయి.

మాచారెడ్డి పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా ఈ విధమైన అక్రమ మద్యం విక్రయాలు లేదా మద్యం సేవించేందుకు ప్రదేశాలు నిర్వహిస్తే, వారి పై వెంటనే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై అనిల్ కుమార్ తెలిపారు.



# ధర్మరావుపేట గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పంపిణీ





## -సర్పంచ్ చేతుల మీదుగా విద్యార్థులకు అందజేత
## - మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్ష

**కామారెడ్డి రూరల్ మార్చి 12 ప్రజా జ్యోతి**

సదాశివనగర్ మండలంలోని ధర్మరావుపేట గ్రామంలో పదవ తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమైన సామాగ్రిని గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ఘనంగా అందజేశారు. రాబోయే పబ్లిక్ పరీక్షలను ధైర్యంగా ఎదుర్కొని మంచి ఫలితాలు సాధించాలని ఆశిస్తూ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు పెన్‌లు, ప్యాడ్లు, పరీక్షలకు అవసరమైన ఇతర సామాగ్రిని అందజేసి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఊమర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పరీక్షల్లో మంచి మార్కులు సాధించి తమ తల్లిదండ్రులకు, గురువులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు భయపడకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, ఉపాధ్యాయులు చెప్పిన మార్గదర్శకాలను పాటిస్తూ లక్ష్యాన్ని సాధించాలని ఆయన అన్నారు.ఉప సర్పంచ్ అశోక్ రెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని విద్యార్థులు ఉన్నత స్థాయికి ఎదగాలని కోరుకుంటూ, ప్రతి ఒక్కరు పట్టుదలతో చదివితే తప్పకుండా విజయాన్ని సాధించగలరని తెలిపారు. గ్రామ ప్రజల సహకారంతో విద్యార్థులకు అవసరమైన సహాయం అందిస్తామని పేర్కొన్నారు.పరీక్షలు విద్యార్థుల జీవితంలో ఒక ముఖ్యమైన దశ అని ఉపాధ్యాయులు తెలిపారు. క్రమశిక్షణతో చదువుకుంటూ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటే మంచి ఫలితాలు సాధించవచ్చని విద్యార్థులకు సూచించారు. అలాగే పరీక్షల సమయంలో ఆత్మవిశ్వాసంతో ఉండాలని, ఎలాంటి భయం లేకుండా ప్రశ్నాపత్రాన్ని సమర్థంగా ఎదుర్కోవాలని ఉపదేశించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పాలకవర్గ సభ్యులు, ఉపాధ్యాయుల బృందం, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు. కార్యక్రమం సంతోషభరిత వాతావరణంలో జరిగింది.పరీక్షలకు హాజరయ్యే ప్రతి విద్యార్థి శాతం వందకు వంద ఉత్తీర్ణత సాధించి గ్రామానికి గౌరవం తీసుకురావాలని గ్రామ ప్రజలు ఆకాంక్షించారు. విద్యార్థుల భవిష్యత్తు ?వలంగా ఉండాలని అందరూ కోరుకుంటూ వారికి ఆశీర్వాదాలు అందించారు.

# గర్గుల్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పూజ

**కామారెడ్డి రూరల్ మార్చి 12 ప్రజా జ్యోతి**

పదవ తరగతిలో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని అమ్మవారిని ప్రార్థన

కామారెడ్డి మండలంలోని గర్గుల్ గ్రామ ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థుల విజయాన్ని ఆకాంక్షిస్తూ ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ రోజు ఉదయం 10:30 గంటలకు గ్రామంలోని శ్రీ సరస్వతి దేవాలయం వద్ద విద్యార్థులకు పరీక్షా సామాగ్రి పూజ నిర్వహించి అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు.రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని ఆకాంక్షిస్తూ పెన్లు, హాల్ టికెట్లు, ఇతర పరీక్షా సామాగ్రికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో శాతం వందకు వంద ఉత్తీర్ణత సాధించాలని శ్రీ సరస్వతి అమ్మవారిని ప్రార్థించారు.కార్యక్రమంలో భాగంగా మన ఊరు ఫౌండేషన్ తరపున దేవాలయ పూజారి దత్తారావు గారిని ఘనంగా సన్మానించారు. విద్యార్థుల భవిష్యత్తు ?వలంగా ఉండాలని, వారు ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా మన ఊరు ఫౌండేషన్ అధ్యక్షులు డి. ప్రభాకర్ మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివి పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి తమ తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. అలాగే ఉపాధ్యక్షులు జి. లింగారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు భయం లేకుండా ధైర్యంగా పరీక్షలు రాయాలని, పట్టుదలతో చదివితే తప్పకుండా విజయాన్ని సాధించగలరని తెలిపారు.



ఉపాధ్యాయులు సి.ఎస్. శ్రీనివాసరావు, డి. సుగుణరాజ్, శ్రీమతి శ్రీదేవి, కే. ప్రసన్నలత, సిహెచ్. సుస్మిత విద్యార్థులకు పరీక్షలపై సూచనలు చేస్తూ సమయాన్ని సద్వినియోగం చేసుకొని క్రమశిక్షణతో చదివితే మంచి ఫలితాలు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో గర్గుల్ ప్రభుత్వ పాఠశాల పదవ తరగతి విద్యార్థిని--విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమం భక్తి, ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.ఈ సందర్భంగా కార్యదర్శి కె. శ్యామ్ ప్రకాష్ మాట్లాడుతూ విద్యార్థుల విజయానికి ఉపాధ్యాయుల మార్గదర్శనం ఎంతో ముఖ్యమని, అందరూ కలిసి విద్యార్థులను ప్రోత్సహిస్తే గ్రామానికి గౌరవం తీసుకురాగలరని తెలిపారు. విద్యార్థులు కష్టపడి చదివి తమ భవిష్యత్తును తీర్చిదిద్దుకోవాలని ఆకాంక్షించారు.

# జీవితం పై విరక్తి చెంది పోచారం ప్రాజెక్ట్ లో దూకి యువకుడి ఆత్మహత్య

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి);**

జీవితం పై విరక్తి చెంది పోచారం ప్రాజెక్ట్ లో దూకి యువకుడి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం చోటుచేసుకుంది.ఎస్సై భార్గవ్ గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని జలాల్ పూర్ గ్రామానికి చెందిన దూదేకుల జహంగీర్(35)కు తొమ్మిది సంవత్సరాల క్రితం ఎర్రారం గ్రామానికి చెందిన షన్నుతో వివాహం జరిగింది.కాగా వీరికి ఇద్దరు కుమారులు,ఒక కుమార్తె కలరు.జీవనోపాధి నిమిత్తం మెదక్ లో పనిచేస్తూ జీవనం కొనసాగించేవాడని,బుధవారం ఉదయం ఇంటి నుంచి పాలు తీసుకువస్తానని చెప్పి తిరిగి రాకపోవడంతో బంధువుల వద్ద,చుట్టుప్రక్కల వెతికిన ఆచూకీ లభించలేదని,గురువారం మధ్యాహ్నం సమయంలో పోచారం ప్రాజెక్ట్ వద్దకు వెళ్లి చూడగా,ప్రాజెక్ట్ వద్ద జహంగీర్ కు చెందిన బట్టలు,చెప్పులు కనబడడంతో ప్రాజెక్ట్ లో మృతదేహం కనబడడంతో కుటుంభ సభ్యులు వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని జాలర్ల సహాయంతో మృతదేహాన్ని బయటకు తీశారు.మద్యానికి బానిసై జీవితంపై విరక్తి చెంది ప్రాజెక్ట్ లోదూకి ఆత్మహత్యకు పాల్పడినట్లు భార్య షన్ను ఫిర్యాదులో పేర్కొన్నారు.మృత దేహాన్ని పోస్టు మార్టం నిమిత్తం ఎల్లారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని,భార్య పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.



# ఫ్లయింగ్ ఆకాడమీ ఏర్పాటు చేయాలి



**కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)**

కామారెడ్డిలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేయాలని కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు కి వినతి పత్రం అందజేసిన కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి ఈ సందర్భంగా ఆయన ప్రకటన విడుదల చేశాడు.రాష్ట్ర రాజధానికి అతి తక్కువ దూరంలో జాతీయ రహదారి, రైల్వే స్టేషన్ అందుబాటులో ఉండి ప్రభుత్వ భూమి కామారెడ్డి జిల్లా కేంద్రంలో ఫ్లయింగ్ అకాడమీ ఏర్పాటు చేస్తే కామారెడ్డి అభివృద్ధి చెందటమే కాకుండా పైలెట్ శిక్షణ ఉంటే యువతకి కూడా ఉపాధి అవకాశాలు ఏర్పడతాయి అని అన్నారు.

## పోతంగల్ కలాన్ లో నానో ఎరువుల వినియోగంపై రైతులకు అవగాహన, సెనగ పంట పరిశీలన






**గాంధారి, మార్చి 12(ప్రజాజ్యోతి )**

ఆత్మ పథకం కింద గురువారం గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవసాయ అధికారి రాజలింగం తెలిపారు. గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి శాస్త్రవేత్త అనిల్ రెడ్డి హాజరై రైతులకు నానో యూరియా, నానో డి.ఏ.పీ ఎరువుల వినియోగం, వాటి ప్రయోజనాలపై వివరంగా అవగాహన కల్పించారు.అనంతరం పోతంగల్ కలాన్ గ్రామంలోని బెంగాల్ గ్రామ్ (సెనగ) పంట పొలాలను సందర్శించి సాగు పద్ధతులపై రైతులకు సూచనలు ఇచ్చారు. ఆధునిక వ్యవసాయ పద్ధతులు పాటిస్తే అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు (ఏఈఓలు) మరియు రైతులు పాల్గొన్నారు.

## తిప్పారం పాఠశాలలో మధ్యాహ్న భోజన పరిశీలన

**గాంధారి, మార్చి 12(ప్రజాజ్యోతి )**




గాంధారి మండలంలోని తిప్పారం గ్రామంలోని ఎంపీ యూపీఎస్ పాఠశాలలో గుర ువారం మండల విద్యా అధికారి బి. శ్రీహరి మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. విద్యా ర్థులకు అందిస్తున్న భోజనం నాణ్యత, పరిశుభ్రత, వంట విధానాలను పరిశీలించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, పోషకాహారంతో కూడిన భోజనం అందించాలని పాఠశాల సిబ్బందికి సూచించారు.అలాగే పాఠశాలలో జరుగుతున్న విద్యా కార్యక్రమాలపై వివరాలు తెలుసుకున్నారు.

# గ్రామాల అభివృద్ధికి సర్పంచులు కీలకం

## కామారెడ్డి కళాభారతిలో గ్రామ సర్పంచులకు అవగాహన సదస్సు

**కామారెడ్డి, మార్చి 12 (ప్రజా జ్యోతి):**
గ్రామాల సమగ్ర అభివృద్ధి మరియు ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు కావాలనే లక్ష్యంతో కామారెడ్డి మండల కేంద్రంలోని కళాభారతి భవనంలో గ్రామ సర్పంచులకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కామారెడ్డి మండలానికి చెందిన 14 గ్రామ పంచాయతీల గ్రామ సర్పంచులు హాజరై అధికారుల సూచనలు, మార్గదర్శకాలు తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలు గ్రామీణ అభివృద్ధికి కేంద్రబిందువులుగా నిలుస్తాయని తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రత, తాగునీటి సరఫరా, రహదారుల అభివృద్ధి, విద్య, ఆరోగ్య సదుపాయాలు వంటి అంశాల్లో సర్పంచులు ముందుండి పనిచేయాలని సూచించారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, గ్రామ సభలను సక్రమంగా నిర్వహించి ప్రజల అభిప్రాయాలను తెలుసుకోవాలని కలెక్టర్ తెలిపారు. అలాగే ప్రభుత్వ నిధులను పారదర్శకంగా వినియోగించి గ్రామాలను ఆదర్శ గ్రామాలుగా తీర్చిదిద్దాలని సూచించారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతలను కాపాడటంలో ప్రజాప్రతినిధులు మరియు ప్రజలు పోలీసులకు సహకరించాలని అన్నారు. గ్రామాల్లో జరిగే చిన్న చిన్న సమస్యలు పెద్దవిగా మారకుండా ముందుగానే పరిష్కరించేందుకు సర్పంచులు, గ్రామ పెద్దలు ముందుండాలని సూచించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా అవగాహన కల్పించాలని, చట్టవిరుద్ధ కార్యకలాపాలపై వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.వివిధ శాఖలకు చెందిన జిల్లా అధికారులు తమ శాఖల పరిధిలో అమలవుతున్న పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలపై సర్పంచులకు వివరించారు. గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు, తాగునీటి సరఫరా, పర్యావరణ పరిరక్షణ, గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు.అలాగే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా పాలన కార్యక్రమాలు, గ్రామాల అభివృద్ధి కోసం చేపడుతున్న ప్రత్యేక చర్యలు, గ్రామ స్థాయి సమస్యల పరిష్కారానికి తీసుకుంటున్న చర్యలను కూడా వివరించారు. గ్రామాల్లో ప్రభుత్వ కార్యక్రమాలు విజయవంతం కావాలంటే సర్పంచులు ప్రజలతో కలిసి పనిచేయాలని అధికారులు సూచించారు.ఈ సదస్సులో పాల్గొన్న సర్పంచులు తమ తమ గ్రామాల్లో ఎదురవుతున్న





సమస్యలను జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. తాగునీటి సమస్యలు, రహదారుల మరమ్మతులు, పారిశుధ్య పనులు, డ్రైనేజ్ సమస్యలు తదితర అంశాలపై అధికారులకు వివరించారు. ఈ సమస్యలను పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని అధికారులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి మండలానికి చెందిన 14 గ్రామ పంచాయతీల సర్పంచులు, మండల స్థాయి అధికారులు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజాప్రతినిధులు మరియు ఇతరులు పాల్గొన్నారు. గ్రామాల అభివృద్ధికి కలిసి పనిచేయాలని అధికారులు సర్పంచులకు పిలుపునిచ్చారు. కార్యక్రమం విజయవంతంగా ముగిసింది.

# చిన్నమల్లారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలలో ఎస్టీఈఏం - సైన్స్ పరికరాల శిక్షణ కార్యక్రమం ప్రారంభం

**కామారెడ్డి రూరల్, మార్చి 12 (ప్రజా జ్యోతి):**
కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి బాలికల ఉన్నత పాఠశాలలో ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎస్టీఈఏం (ఎస్ టీ ఈ ఎం మరియు సైన్స్ పరికరాల శిక్షణ కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై విద్యార్థినులకు అవగాహన కల్పించడం లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇంటెల్ కంపెనీ సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిక్షణ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నళిని మేడమ్ చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది.
ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన మొబైల్ సైన్స్ ల్యాబ్ మరియు సైన్స్ పరికరాలను పరిశీలించిన అతిథులు విద్యార్థినులతో మాట్లాడుతూ సైన్స్, టెక్నాలజీ రంగాలలో ముందుకు సాగాలని ప్రోత్సహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన చుక్కాపూర్ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయం డైరెక్టర్ రామాగౌడ్ మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇలాంటి ఆధునిక శిక్షణ కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని అన్నారు. ఎర్త్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పాఠశాలలో నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలను విద్యార్థినులు చక్కగా అర్థం చేసుకుని సద్వినియోగం చేసుకుంటే భవిష్యత్తులో ఉన్నత స్థాయికి ఎదగవచ్చని పేర్కొన్నారు.
అలాగే పాఠశాలలో విద్యా ప్రమాణాలు మరింత మెరుగుపడేందుకు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు కలిసి కృషి చేయాలని సూచించారు. వచ్చే విద్యా సంవత్సరంలో పాఠశాలలో విద్యార్థినుల సంఖ్య పెరగడానికి గ్రామ ప్రజలు సహకరించాలని కోరారు.
ఎర్త్ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ శిక్షణ కార్యక్రమం ద్వారా విద్యార్థినులకు సైన్స్ ప్రయోగాలు, టెక్నాలజీ పరికరాల వినియోగం, రోబోటిక్స్ మరియు కంప్యూటర్ పరిజ్ఞానం వంటి అంశాలపై అవగాహన కల్పిస్తామని తెలిపారు. 20 రోజుల పాటు నిర్వహించే మొబైల్ సైన్స్ ల్యాబ్ ద్వారా విద్యార్థినులు సైన్స్ పట్ల ఆసక్తి పెంపొందించుకుని, ప్రయోగాల ద్వారా నేర్చుకునే అవకాశాన్ని పొందుతారని వివరించారు.
ఆదర్శ పూర్వ విద్యార్థుల కమిటీ అధ్యక్షులు వెంకటాచలం మాట్లాడుతూ, గ్రామ పాఠశాల అభివృద్ధికి ఎర్త్ ఫౌండేషన్ అందిస్తున్న సహకారం



అభినందనీయమని అన్నారు. గ్రామ పాఠశాల విద్యార్థులకు కంప్యూటర్ విద్య, స్పోకెన్ ఇంగ్లీష్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏ ఎల్ వంటి ఆధునిక అంశాలపై అవగాహన కల్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సేవలను గ్రామ ప్రజలు మరియు విద్యార్థులు పూర్తిగా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ భీమయ్యల లక్ష్మి, ఉప సర్పంచ్ స్వప్న, ఆదర్శ పూర్వ విద్యార్థుల కమిటీ సభ్యులు, ఎర్త్ ఫౌండేషన్ కోఆర్డినేటర్ ఆంజనేయులు, స్పోకెన్ ఇంగ్లీష్ ఇన్స్ట్రక్టర్ శ్యామ్, ఈఎల్ శిక్షకురాలు నవ్య, పాఠశాల ఉపాధ్యాయినులు మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, 6వ తరగతి నుంచే విద్యార్థులకు సైన్స్ మరియు టెక్నాలజీపై ఉచితంగా అవగాహన కల్పించడం హర్షణీయమని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు ఇలాంటి అవకాశాలు కల్పించడం ద్వారా వారి ప్రతిభ వెలుగులోకి వస్తుందని పేర్కొన్నారు. ఎర్త్ ఫౌండేషన్ చేపడుతున్న విద్యా కార్యక్రమాలు గ్రామ పాఠశాలల అభివృద్ధికి దోహదపడుతున్నాయని అభిప్రాయం వ్యక్తం చేస్తూ సంస్థ ప్రతినిధులకు ధన్యవాదాలు తెలిపారు.




# పోతంగల్ కలాన్‌లో సీఎం, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం



**గాంధారి, మార్చి 12 (ప్రజాజ్యోతి)**
గాంధారి మండలంలోని పోతంగల్ కలాన్ గ్రామంలో మహిళా సంఘ భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయడంపై గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మదన్ మోహన్ చిత్రపటాలకు మహిళలు, ప్రజా ప్రతినిధులు కలిసి పాలాభిషేకం నిర్వహించారు.గ్రామంలో మహిళా భవనం ఏర్పాటుకు నిధులు మంజూరు చేయడం పట్ల కృతజ్ఞతగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. మహిళా సంఘాల అభివృద్ధికి సహకరించిన సీఎం, ఎమ్మెల్యేకు గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు

# రైతు సంక్షేమ కమిటీ ఛైర్మన్‌ను కలిసిన లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్



**గాంధారి, మార్చి 12 (ప్రజాజ్యోతి)**
తెలంగాణ రాష్ట్ర లబనా సమాజ్ అధ్యక్షులు తాన్ సింగ్ నాయక్ గురువారం హైదరాబాద్‌లోని బి ఆర్ కే భవన్ లో రైతు సంక్షేమ కమిటీ ఛైర్మన్ కోదండ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి జ్ఞాపిక అందజేశారు.ఇందుకు ముందు జనవరి 8న గాంధారిలో తమ సమస్యలపై మెమోరాండం అందజేసినట్లు తెలిపారు. లబనా సమాజ్‌కు సంబంధించిన వివిధ అంశాలపై ఛైర్మన్‌కు వివరించి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరినట్లు చెప్పారు.ఈ సందర్భంగా ఛైర్మన్ కోదండ రెడ్డి సమస్యలను పరిశీలిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# నేడు ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):**
ఉపాధి హామీ పనుల్లో భాగంగా ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ 2024 నుండి మార్చి 2025 వరకు నాగిరెడ్డిపేట్ మండలంలోని 27 గ్రామ పంచాయితీల్లో జరిగిన జరిగిన ఉపాధి హామీ పనుల సామాజిక తనిఖీకి సంబంధించి ప్రజా వేదికను శుక్రవారం మండల పరిషత్ కార్యాలయము సమావేశపు గదిలో జరుగుతుందని ఏపీవో సాయిలు పేర్కొన్నారు

# సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం

**నాగిరెడ్డిపేట్,మార్చి12(ప్రజాజ్యోతి):**
నాగిరెడ్డిపేట మండలంలో 17 గ్రామాలకు స్త్రీ శక్తి భవనాలను మంజూరు చేయించినందుకుగాను ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆదేశానుసారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శ్రీధర్ గౌడ్ ఆధ్వర్యంలో గురువారం ధర్మారెడ్డి గ్రామంలో గ్రామ మహిళలతో సీఎం,ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి దివిటీ కిష్టయ్య మాట్లాడుతూ ఎమ్మెల్యే మదన మోహన్ ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోతోందని,ఎమ్మెల్యే కృషితో ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతున్నాయన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు మాధవి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, యూత్ అధ్యక్షులు, వివో సభ్యులు,గ్రామ అధ్యక్షురాలు పాల్గొన్నారు.



# ఇమ్మడి గోపి దారుణ హత్య పై సమగ్ర విచారణ చేయాలి

## – నిజామాబాద్ పోలీస్ కమిషనర్

**రామారెడ్డి మార్చ్ 12 (ప్రజా జ్యోతి)**

ఇమ్మడి గోపి ముదిరాజ్ దారుణ హత్య పై సమగ్ర విచారణ జరిపించుట గుర్చి పై విషయాన్ని అనుసరించి తెలంగాణ ముదిరాజ్ సమన్వయ కమిటీ నిజామాబాద్ పోలీస్ కమిషనర్ కు విన్నవించడం జరిగింది. ఇందల్వాయి మండలం లింగాపూర్ గ్రామ శివారు సబ్ స్టేషన్ దగ్గర లో గత రాత్రి 11 న కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు మరియు ముదిరాజ్ మహా సభ రాష్ట్రఉపాధ్యక్షులు గా సర్పంచ్ గా ఎంపీపీ గా అనేక సేవ, అభివృద్ధి కార్యక్రమ లో పాల్గొంటూ ప్రజల మన్ననలు పొందిన ప్రజా నాయకుడు ఇమ్మడి గోపి ముదిరాజ్ హత్య పై అనేక అనుమానాలు నెలకొన్నాయి, అతని రాజకీయ ఎదుగుదల ను ఓర్చుకోలేక రాజకీయ ప్రత్యర్థులు గోపి ముదిరాజ్ హత్య చేసి ఉండొచ్చు ఈ హత్య వెనుక బలమైన రాజకీయ నాయకులు ఉన్నారని రాష్ట్ర ముదిరాజ్ మహాసభ సభ్యులం అనుమానిస్తున్నాం. కనుక దీని పై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ చేసి దీని వెనుక ఎంతటి నాయకులు ఉన్న కఠినంగా శిక్షించాలని మనవి చేయలేనని ముదిరాజ్ మహాసభ కోరడం



జరిగింది.తెలంగాణ ముదిరాజ్ సమన్వయ కమిటీ సభ్యులు డా. చొప్పరి శంకర్ ముదిరాజ్, డాక్టర్ గుండ్లపల్లి శ్రీను ముదిరాజ్,బోళ్ళ కరుణాకర్ ముదిరాజ్,యాసడం నర్సింగ్ ముదిరాజ్,అల్లుడు జగన్ ముదిరాజ్, డా. మద్దెల సంతోష్ ముదిరాజ్, బొమ్మరగని రాజు ముదిరాజ్,తమ్మనబోయిన గోపి ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# చిన్నమల్లారెడ్డి గ్రామంలో మహిళా సంఘాల సమావేశం







## సర్పంచ్‌కు సన్మానం

**కామారెడ్డి రూరల్, మార్చి 12 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం చిన్నమల్లారెడ్డి గ్రామంలో మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. గ్రామ అభివృద్ధి, మహిళా సాధికారత మరియు స్వయం సహాయక సంఘాల బలోపేతం లక్ష్యంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామానికి సంబంధించిన పలు అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించారు.

ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు గ్రామ సర్పంచ్‌కు ఘనంగా సన్మానం చేశారు. గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ మహిళా సంఘాలకు సహకరిస్తున్నందుకు కృతజ్ఞతగా ఈ సన్మానం నిర్వహించారు. మహిళా సంఘాల కార్యకలాపాలను ప్రోత్సహిస్తూ, గ్రామంలో మహిళల ఆర్థికాభివృద్ధికి దోహదపడుతున్నందుకు సర్పంచ్‌కు అభినందనలు తెలిపారు.

సమావేశంలో మహిళా సంఘాల సభ్యులు మాట్లాడుతూ, గ్రామంలో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలకు సర్పంచ్ అందిస్తున్న సహకారం అభినందనీయమని పేర్కొన్నారు. మహిళలు స్వయం సహాయక సంఘాల ద్వారా ఆర్థికంగా బలపడాలని, ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధిలో మహిళల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. మహిళా సంఘాలు బలోపేతం అయితే గ్రామ అభివృద్ధి మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. మహిళలు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టి ఆర్థికంగా ఎదగాలని సూచించారు. ప్రభుత్వం అందిస్తున్న వివిధ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.


ఈ సందర్భంగా మహిళా సంఘాల సభ్యులు గ్రామంలోని సమస్యలు, అభివృద్ధి అవసరాలు, సంక్షేమ పథకాల అమలుపై తమ అభిప్రాయాలను వెల్లడించారు. గ్రామంలోని మహిళల సంక్షేమం కోసం మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్, ఉప సర్పంచ్, మార్కెట్ కమిటీ చైర్మన్, మాజీ సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సమావేశం అనంతరం మహిళా సంఘాల సభ్యులు సర్పంచ్‌ను శాలువాతో సన్మానించి కృతజ్ఞతలు తెలిపారు.

# ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

## ఎమ్మెల్యే డా.ఆర్. భూపతి రెడ్డిని కలిసిన సీఐటీయూ నాయకులు

**నిజామాబాద్ రూరల్: మార్చి, 12 (ప్రజా జ్యోతి):**

ఆశా వర్కర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీఐటీయూ అనుబంధ ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో ఆశా వర్కర్లు గురువారం నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డిని కలిశారు. యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్ నేతృత్వంలో ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆశా వర్కర్లకు నెలకు రూ.18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించడంతో పాటు ఎన్‌హెచ్‌ఎమ్‌కు తగిన నిధులు కేటాయించాలని కోరారు. అలాగే జనవరి, ఫిబ్రవరి నెలల పారితోషికాన్ని వెంటనే చెల్లించడంతో పాటు కేంద్ర ప్రభుత్వం పెంచిన రూ.1,500 పారితోషికాన్ని అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. రానున్న అసెంబ్లీ సమావేశాల్లో ఆశా వర్కర్ల సమస్యలను ప్రస్తావించాలని ఎమ్మెల్యేను కోరారు.దీనిపై ఎమ్మెల్యే డా. ఆర్. భూపతి రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు. కార్యక్రమంలో డిసిసి ప్రధాన కార్యదర్శి వెల్మ భాస్కర్ రెడ్డి కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.







# ఎన్నికల హామీ నిలబెట్టుకున్న సర్పంచ్ భూక్య శ్రీనివాస్



**కామారెడ్డి రూరల్, మార్చి 12 (ప్రజా జ్యోతి):**

కామారెడ్డి మండలం క్యాసంపల్లి తండాలో గ్రామ సర్పంచ్ భూక్య శ్రీనివాస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకున్నారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు వివాహ సహాయం అందజేస్తామని ఇచ్చిన మాట ప్రకారం ఈరోజు క్యాసంపల్లి తండాకు చెందిన నిరుపేద కుటుంబం బానోతు త్రిష వివాహానికి రూ. 5,016 ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య శ్రీనివాస్ మాట్లాడుతూ, గ్రామంలో ఉన్న పేద కుటుంబాలకు అవసరమైన సమయంలో సహాయం చేయడం తన బాధ్యతగా భావిస్తున్నానని తెలిపారు. గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు. గ్రామంలో ఎవరైనా అవసరంలో ఉన్నప్పుడు గ్రామపంచాయతీ తరపున సహాయం అందించేందుకు ఎప్పుడూ సిద్ధంగా ఉంటామని చెప్పారు.

సర్పంచ్ అందజేసిన ఆర్థిక సహాయానికి బానోతు త్రిష కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తూ సర్పంచ్ భూక్య శ్రీనివాస్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గ్రామంలోని నిరుపేద కుటుంబాలకు అండగా నిలుస్తూ సహాయం చేయడం అభినందనీయమని గ్రామ ప్రజలు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారూ

# ఏఎస్పి చైతన్య రెడ్డి అరైవ్ అలైవ్ కార్యక్రమం పై ప్రజా ప్రతినిధులకు అవగాహన





**కామారెడ్డి ప్రతినిధి మార్చి 12. (ప్రజాజ్యోతి)**

గ్రామీణ ప్రాంతాల్లో రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించడానికి ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యంగా యువతలో రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రమాదాలు తగ్గించడానికి, రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించడంలో గ్రామ సర్పంచ్‌లు కీలక పాత్ర పోషించాలని, ప్రతి యువత రోడ్డు ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరించడం, వేగాన్ని నియంత్రించడం, మొబైల్ ఫోన్ వాడకపోవడం, మద్యం సేవించి వాహనం నడపకపోవడం వంటి నియమాలను తప్పనిసరిగా పాటించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.గ్రామ సర్పంచ్‌లు స్థానికంగా యువత కోసం అవగాహన శిబిరాలు నిర్వహించడానికి, స్కూల్‌లలో, అంగన్‌వాడీ కేంద్రాల్లో, యువకేంద్రాలలో రోడ్డు భద్రతా సెంటర్లలో ట్రైనింగ్‌ను పర్యవేక్షించాల్సిన బాధ్యతను తీసుకోవాలని,ఈ కార్యక్రమం ద్వారా యువత రోడ్డు ప్రమాదాల నుండి స్వయంగా రక్షణ తీసుకోవడం, సురక్షితంగా ప్రయాణించడం కోసం అవగాహన పెంపొందించడం లక్ష్యం గా ముందుకు సాగాలని తెలిపారు.

